# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 40, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 29 - ఏప్రిల్ - 2025


## కశ్మీర్ లో ఉగ్రవాదుల దోబూచులాట... చిక్కినట్టే చిక్కి..!

పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల ముమ్మర గాలింపు

అనేకసార్లు భద్రతా దళాల కళ్లుగప్పి తప్పించుకున్న ముష్కరులు



కుల్గాం అడవుల్లో కాల్పులు జరిపి పలాయనం

ఓ గ్రామంలో భోజనం చేస్తూ ఆహారంతో సహా పరారీ

బైసరన్ లోయలో పర్యాటకుల నుంచి ఫోన్లు లాక్కున్న ఉగ్రవాదులు

## సరిహద్దుల్లో ఉద్రికత్తల వేళ...

మోదీ-రాజ్ నాథ్ కీలక సమావేశం ప్రధానితో రక్షణ మంత్రి భేటీ



ప్రధాని నివాసానికి వెళ్లి మోదీని కలుసుకున్న రాజ్ నాథ్ సింగ్

సుమారు 40 నిమిషాల పాటు చర్చలు

మధ్యాహ్నం పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశం!

## పహల్గామ్ ఉగ్రదాడిపై వ్యాఖ్యలు కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక



పహల్గామ్ దాడిపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలతో తీవ్ర వివాదం

ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో అధిష్ఠానం ఆగ్రహం

పరిధి దాటొద్దంటూ నేతలకు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే తీవ్ర హెచ్చరిక

దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా మాట్లాడొద్దని ఆదేశాలు

## ఏపీకి వర్ష సూచన.. తెలంగాణలో ఎండ తీవ్రత



ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు

తెలంగాణలో 40 డిగ్రీలు దాటనున్న ఉష్ణోగ్రతలు

ఉభయ రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం: సీఎం చంద్రబాబు

- రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని మోదీ
- ఈ నేపథ్యంలో ఎన్డీఏ నేతలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదన్న చంద్రబాబు
- అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక అన్న సీఎం



**అమరావతి,:** అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మిగతా..2లో

## అక్కడి కంపెనీల సీఈవోలు తెలుగు వాళ్లే



అమరావతి విట్ వర్సిటీలో అభివృద్ధి పనులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు.

స్టార్టప్‌ల కోసం 'వి-లాంచ్ ప్యాడ్ 2025'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి.

గతంలో ఐటీని ప్రోత్సహించా, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీకి ప్రాధాన్యం: సీఎం.

మే 2న ప్రధాని మోదీ అమరావతికి రాక, రాజధాని పనులు పునఃప్రారంభం.

విట్‌లో 95% ప్లేస్‌మెంట్లుబీ ఉద్యోగాలు ఇవ్వాలని విద్యార్థులకు సూచన.

**అమరావతి,:** ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో భారతీయులు, ప్రత్యేకించి తెలుగువారు కీలక స్థానాల్లో రాణిస్తున్నారని, సిలికాన్ వ్యాలీ వంటి టెక్నాలజీ కేంద్రాల్లో అనేక మిగతా..2లో

## సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్న మంత్రి



- సోనియా గాంధీ కాళ్లు కేసీఆర్ మొక్కారు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు
- కేసీఆర్ పదేళ్ల పాలనలో రూ.10 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ
- అవినీతికి పాల్పడిన కొందరు జైలులో, మరికొందరు అమెరికాలో ఉన్నారని వ్యాఖ్య
- నల్గొండ నేతలు సంకల్పిస్తే ఎల్కతుర్తి సభ కంటే పెద్ద సభ నిర్వహిస్తామని ధీమా

## జానారెడ్డికి సీఎం రేవంత్ కీలక బాధ్యతలు

- తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు
- స్థానిక సంస్థల ఎన్నికల దిశగా ప్రభుత్వం కసరత్తు
- మంత్రివర్గం- పీసీసీ విస్తరణ పైన తుది నిర్ణయం జరగలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో కీలక మంత్రాంగం



- శాంతి చర్చలు, కాల్పుల విరమణకు సంబంధించి జానా రెడ్డికి మంచి అనుభవం ఉంది

**హైదరాబాద్,:** తెలంగాణ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. అటు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా ప్రభుత్వం లో కసరత్తు కొనసాగుతోంది. ఇటు మంత్రివర్గం- పీసీసీ విస్తరణ పైన తుది నిర్ణయం జరగలేదు. ఈ సమయంలో అనూహ్యంగా సీనియర్ నేత జానారెడ్డికి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ కీలక మంత్రాం గం చేసారు. జానారెడ్డి అనుభవం వినియోగించుకోవాలని డిసైడ్ అయ్యారు. కొత్త బాధ్యతలు అప్పగించారు. ఈ ఎపిసోడ్ లో కాంగ్రెస్ ముఖ్య నేత దిగ్విజయ్ సింగ్ మిగతా..2లో

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే



- కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.
- "గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబు
- ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి

## హామీ నిలబెట్టుకున్నాం...

### చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

- చేపల వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం
- శ్రీకాకుళంలో పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- హామీ నెరవేర్చడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గతంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 10,000 భృతిగా అందేది. తాజాగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ మొత్తాన్ని రూ. 20,000కు పెంచినట్లు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీని కార్యరూపం దాల్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా..2లో

## తాలిబాన్ నేతలతో భారత అధికారుల భేటీ!



### పాక్‌కు దబిడి దిబిడే..!

**న్యూఢిల్లీ,:** తాలిబన్ నేతలతో భారత ప్రత్యేక రాయబారి ఆనంద్ ప్రకాష్ సమావేశం అయ్యారు. పలువురు అధికారులతో కలిసి ఆయన ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్‌కు వెళ్లారు. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి మౌల్వీ అమీర్ ఖాన్ ముత్తాకితో ఈ సందర్భంగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక రాజకీయ సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, రవాణా సహకారాన్ని పెంపొందించడం, ఇటీవలి ప్రాంతీయ పరిణామాల చర్చించారు. మిగతా..2లో

- తాలిబన్ నేతలతో భారత ప్రత్యేక రాయబారి ఆనంద్ ప్రకాష్ సమావేశం అయ్యారు
- పాకిస్తాన్‌తో మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల పై కూడా ఈ సమావేశంలో చర్చ..
- ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి, రెండు దేశాల మధ్య ప్రజల రాకపోకలను సులభతరం చేయాలని కోరారు

## కశ్మీర్ లో ఉగ్రవాదుల దోబూచులాట... చిక్కినట్టే చిక్కి..!

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ పరిసర ప్రాంతాల్లో నక్కిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. అయితే, ఈ ముష్కరులు పలుమార్లు భద్రతా దళాలకు చిక్కినట్టే చిక్కి తృటిలో తప్పించుకుంటున్నారు. వీరి కదలికలను నాలుగుసార్లు గుర్తించినప్పటికీ, దట్టమైన అడవుల మధ్య వారు చాకచక్యంగా తప్పించుకు తిరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో ఒకసారి భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నాయి.

అడవుల్లో కొనసాగుతున్న వేట

దక్షిణ కశ్మీర్‌లోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో భద్రతా దళాలు ఉగ్రవాదులకు అత్యంత సమీపానికి వచ్చిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా స్థానికుల నుంచి అందుతున్న సమాచారంతో ఇంటెలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు ఉగ్రవాదుల కదలికలను పసిగడుతున్నాయి. "ఇదో దోబూచులాట వ్యవహారంలా సాగుతోంది. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా, వెంటనే కాల్పులు జరిపి తప్పించుకుంటున్నారు. ఇక్కడి అడవులు చాలా దట్టంగా ఉండటం వారికి కలిసొస్తోంది. వారిని కచ్చితంగా పట్టుకుంటాం, ఇది కొద్ది రోజుల వ్యవహారమే" అని ఓ సీనియర్ సైనిక అధికారి మీడియాకు వెల్లడించారు.

పలు ప్రాంతాల్లో కదలికలు... తృటిలో పరారీ

సమాచారం ప్రకారం, ఉగ్రవాదులు తొలుత అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం తహసీల్ పరిధిలో గుర్తించారు. బలగాలు అక్కడికి చేరుకునే లోపే వారు సమీపంలోని దట్టమైన అడవుల్లోకి పారిపోయారు. అనంతరం వారి కదలికలు కుల్గాం అడవుల్లో కనిపించాయి. అక్కడ బలగాలను చూసిన ఉగ్రవాదులు కాల్పులు జరిపి తప్పించుకున్నారు. ఆ తర్వాత త్రాల్ కొండల్లో వారి ఉనికిని గుర్తించినప్పటికీ, అక్కడి నుంచి కూడా జారుకున్నారు. తాజాగా కొకెర్‌నాగ్ ప్రాంతంలో వారి జాడ తెలిసింది. ప్రస్తుతం వారు ఈ ప్రాంతం చుట్టుపక్కలే సంచరిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఓ గ్రామంలోని ఇంట్లో రాత్రి భోజనం చేస్తున్న సమయంలో బలగాలు చుట్టుముట్టడంతో, వారు ఆహారాన్ని తీసుకుని అక్కడి నుంచి కూడా పారిపోయినట్లు ఓ అధికారి తెలిపారు.

నిత్యావసరాల సేకరణలో అప్రమత్తత.. ఫోన్ల లూటీ!

ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు కావాల్సిన నిత్యావసర సరుకుల సేకరణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా గ్రామాలకు సమీపంలో ఉన్న తమ సహాయకుల ద్వారా ఆహారం తెప్పించుకునే క్రమంలో హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభించే అవకాశం ఉంటుంది. కానీ, ఈ బృందం చాలా అప్రమత్తంగా కదులుతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు, ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు పర్యాటకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కున్నట్లు సమాచారం అందింది. తమ సహచరులతో మాట్లాడేందుకు ఈ ఫోన్లను ఉపయోగించే అవకాశం ఉందని భావిస్తున్న నిఘా వర్గాలు, టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా పహల్గాం చుట్టుపక్కల అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు ఒకవేళ కిష్త్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే, అక్కడి పర్వత ప్రాంతాలు, తప్పించుకునే మార్గాల కారణంగా జమ్మూలోని దట్టమైన అడవుల్లోకి సులభంగా చేరుకునే ప్రమాదం ఉందని, ఇది ఆపరేషన్‌ను మరింత సంక్లిష్టంగా మారుతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## పహల్గామ్ ఉగ్రదాడిపై వ్యాఖ్యలు
## కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక

**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై ప్రజల నుంచి, ఇతర పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా రంగంలోకి దిగి, వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేతలపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావద్దని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ నేతలు ఎవరూ గీత దాటకూడదని ఖర్గే స్పష్టం చేశారు. పార్టీ అధికారిక వైఖరికి భిన్నంగా, దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరు మాట్లాడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు అధికారిక ఆదేశాలు కూడా జారీ చేశారు. పహల్గామ్ దాడిని దేశ ఐక్యత, సమగ్రతపై జరిగిన దాడిగా అభివర్ణించిన ఖర్గే, ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తమ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని పునరుద్ఘాటించారు.

కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శనాస్త్రాలు

పహల్గామ్‌లో ఉగ్రవాదులు బాధితుల మతం అడిగి చంపి ఉండరంటూ కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ మంత్రి ఆర్బీ తిమ్మాపూర్ వ్యాఖ్యానించారు. ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పాకిస్థాన్ చెబుతున్నందున సింధూ జలాలను నిలిపివేయడం సరికాదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సైఫుద్దీన్ సోజ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కాంగ్రెస్ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్‌ను కించపరిచేలా కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను పాకిస్థాన్ మీడియా ప్రముఖంగా ప్రసారం చేస్తోందని ఆయన ఆరోపించారు. శత్రు దేశం ముందు దేశ గౌరవాన్ని తగ్గించేలా కాంగ్రెస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. సొంత పార్టీ నేతల వ్యాఖ్యలను అదుపు చేయడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ విఫలమయ్యారా అని ఆయన ప్రశ్నించారు. ఉగ్రదాడి ఘటనలో ప్రపంచ దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తుంటే, దేశంలోని కొందరు నేతలే వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. జాతీయ ఐక్యత గురించి కాంగ్రెస్ నేతలు చేసే ప్రసంగాలు కేవలం మాటలకే పరిమితమా అని నిలదీశారు.

## సరిహద్దుల్లో ఉద్రికత్తల వేళ...
### మోదీ-రాజ్ నాథ్ కీలక సమావేశం ప్రధానితో రక్షణ మంత్రి భేటీ

**న్యూఢిల్లీ,:** పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల పనేనని, ఉగ్రవాదాన్ని పాక్ పెంచిపోషిస్తోందని భారత్ ఆరోపించింది. ఉగ్రవాదులకు, తద్వారా పాక్ కు గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లిన రాజ్ నాథ్.. పహల్గామ్ లో తాజా పరిస్థితిని, భద్రతా బలగాల సన్నద్ధతను వివరించినట్లు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయన మోదీకి తెలియజేశారు. అంతకుముందు, ఆదివారం నాడు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్‌తో రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఆ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రధానికి రాజ్ నాథ్ సింగ్ వివరించారు. ప్రధాని మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు.


మధ్యాహ్నం మరో కీలక సమావేశం..

రక్షణ వ్యవహారాలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా సోమవారం సమావేశమయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్ హౌస్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ సమావేశం జరగనున్నట్లు అధికార వర్గాల సమాచారం.

## సోనియా గాంధీ చొరవతోనే
## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్న మంత్రి

**హైదరాబాద్, :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటు క్రెడిట్ పూర్తిగా సోనియా గాంధీదేనని, కేసీఆర్ పాలన అవినీతిమయంగా సాగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని ఆయన స్పష్టం చేశారు. “సోనియా గాంధీ ఇవ్వకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు” అని కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ఇచ్చింది సోనియా అని కేసీఆర్ కూడా స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ పాలిట కేసీఆర్ ఒక విలన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై కూడా మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ తన పాలనా కాలంలో సుమారు రూ.10 లక్షల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. “కేసీఆర్ పాలనలో అవినీతికి పాల్పడిన కొందరు ఇప్పుడు జైలులో ఉన్నారు. మరికొందరు అమెరికాలో తలదాచుకున్నారు” అని మంత్రి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని కోమటిరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా నేతలు తలచుకుంటే ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన సభ కంటే పెద్ద బహిరంగ సభను నిర్వహించి తమ సత్తా ఏమిటో చూపించగలమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే



నల్గొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. “గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది” అని ఉత్తమ్ అన్నారు.

# గేమ్ చేంజర్ డీల్...
### భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం



ఢిల్లీ: భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు. ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, భారత నౌకాదళానికి 22 సింగిల్ సీట్ రఫేల్-ఎం జెట్స్, నాలుగు ట్విన్ సీట్ శిక్షణ విమానాలు అందనున్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రధానంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ పై నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. కొద్ది రోజుల క్రితమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఒప్పందంలో భాగంగా విమానాలతో పాటు కొన్ని రకాల ఆయుధాలు, సిమ్యులేటర్లు, సిబ్బందికి శిక్షణ, ఐదేళ్ల పాటు పనితీరు ఆధారిత లాజిస్టిక్స్ సహకారం కూడా ఫ్రాన్స్ అందించనుంది. ఒప్పందం విలువలో ప్రాథమికంగా 15 శాతం మొత్తాన్ని భారత్ చెల్లించనుంది. మొత్తం 26 విమానాల డెలివరీ ప్రక్రియ 37 నెలల నుంచి 65 నెలల మధ్య పూర్తవుతుందని, 2031 నాటికి అన్ని జెట్స్ నౌకాదళానికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. సముద్ర లక్ష్యాలపై దాడులు, వాయు రక్షణ, నిఘా వంటి బహుళ ప్రయోజనకరమైన ఈ 4.5వ తరం రఫేల్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాయి. ఈ జెట్స్‌లో 70 కిలోమీటర్ల పరిధి గల ఎక్సోసెట్ ఏఎం39 యాంటీ-షిప్ మిస్సైళ్లు, 300 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్కాల్ప్ గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, 120-150 కిలోమీటర్ల పరిధిలో శత్రు విమానాలను ఎదుర్కోగల అత్యాధునిక మెటియోర్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. 2022లో నౌకాదళం నిర్వహించిన విస్తృత స్థాయి పరీక్షల్లో అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ కన్నా ఫ్రెంచ్ రఫేల్-ఎం మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటికే భారత వైమానిక దళం 36 రఫేల్ జెట్స్‌ను వినియోగిస్తుండటంతో లాజిస్టిక్స్, విడిభాగాలు, నిర్వహణలో సౌలభ్యం కూడా రఫేల్-ఎం ఎంపికకు కలిసొచ్చింది. ప్రస్తుతం నౌకాదళం వద్ద రష్యా నుంచి 2009 తర్వాత కొనుగోలు చేసిన 45 మిగ్-29కె యుద్ధ విమానాల్లో సుమారు 40 మాత్రమే ఉన్నాయి. ఇవి ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి పనిచేస్తున్నాయి. అయితే, మిగ్-29కె విమానాలు తరచూ నిర్వహణ సమస్యలు, సేవల లభ్యత లోపాలతో ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపు, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో దశాబ్దం పట్టే అవకాశం ఉండటంతో, మధ్యంతర చర్యగా ఈ 26 రఫేల్-ఎం జెట్స్ కొనుగోలు చేయాలని నౌకాదళం నిర్ణయించింది. ఈ కొత్త యుద్ధ విమానాల చేరికతో హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ పటిష్టత మరింత పెరగనుంది.

## ఏపీకి వర్ష సూచన.. తెలంగాణలో ఎండ తీవ్రత

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో సోమవారం (నేడు) పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవగా.. అనకాపల్లి జిల్లా రావికమతం, వైఎస్సార్ జిల్లా వేంపల్లిలో 41.4 డిగ్రీలు, విజయనగరం జిల్లా గుర్లలో 41.2 డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లా మురమండ, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. సోమవారం ఉదయం మెదక్ లో అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ లో 35 డిగ్రీల టెంపరేచర్ నమోదైందని అధికారులు తెలిపారు. మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, భద్రాచలం, రామగుండం, నిజామాబాద్, హనుమకొండ జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

## క్కడి కంపెనీల సీఈవోలు తెలుగు వాళ్లే

మొదటి పేజి తరువాయి

నిలుస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు తమ ప్రతిభతో ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విట్-ఏపీ క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం, నూతన స్టార్టప్ ఆలోచనలకు ఊతమిచ్చేందుకు ఏర్పాటు చేసిన ‘వి-లాంచ్ ప్యాడ్ 2025’ ఇంక్యుబేషన్ సెంటర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. విద్యార్థులనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ, విట్-ఏపీలో 95 శాతం మంది విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని, అయితే కేవలం ఉద్యోగాలతో సంతృప్తి చెందకుండా, వినూత్న ఆలోచనలతో నూతన సంస్థలను స్థాపించి, పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని, కేవలం 14 నెలల్లోనే హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించి చూపించామని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో ఐటీయే భవిష్యత్తు అని చెప్పానని, ఇప్పుడు కాలం మారిందని, క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన సాంకేతికతలు కీలకంగా మారాయని అన్నారు. ఇప్పుడు ఈ నూతన టెక్నాలజీలను ప్రోత్సహించడంపై దృష్టి సారించానని స్పష్టం చేశారు. ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్ ఉద్యోగానికి కూడా తీవ్ర పోటీ ఉండేదని, కానీ నేడు ఐటీ రంగంలో ఉద్యోగాలకు యువత అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇది మారిన ప్రాధాన్యతలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీ నిలబెట్టుకున్నాం...

మొదటి పేజి తరువాయి

“మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. వేట నిషేధ భృతిని రెట్టింపు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది” అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పెంచిన భృతి మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పెంపుదల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,29,178 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం ప్రభుత్వం రూ. 259 కోట్లను కేటాయించిందని వెల్లడించారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, స్థానికంగానే వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పవన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘమైన సముద్ర తీరం ఉందని, ఈ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## జానారెడ్డికి సీఎం రేవంత్ కీలక బాధ్యతలు

మొదటి పేజి తరువాయి

ఈ ఎపిసోడ్ లో కాంగ్రెస్ ముఖ్య నేత దిగ్విజయ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో కీలక మంత్రాంగం చేసారు. శాంతి చర్చల దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై జానారెడ్డితో సీఎం చర్చించారు. తాజాగా సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ తెలంగాణ నేతలు భేటీ అయ్యారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల అంశం పై జానారెడ్డి సలహాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందులో భాగంగానే శాంతి చర్చలపై సీఎం రేవంత్, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి చర్చించారు. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో సీఎం ఫోన్లో మాట్లాడారు. గతంలో ఏపీ పార్టీ ఇంచార్జ్‌గా దిగ్విజయ్ సింగ్ ఉన్న సమయంలోనే శాంతి చర్చలు జరిగాయి. శాంతి చర్చలు, కాల్పుల విరమణకు సంబంధించి జానా రెడ్డికి మంచి అనుభవం ఉంది. గతంలో చర్చలు జరిగిన సమయంలో జానా రెడ్డి హోంమంత్రిగా ఉన్నారు. చర్చల్లో జానారెడ్డి చాలా కీలకమైన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్ నేత సలహాలు, సూచనలు తీసుకుంటామని శాంతి చర్చల కమిటీకి సీఎం తెలిపారు. ఇందులో భాగం గానే జానారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఈ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఆపరేషన్ కగార్‌పై సీఎం జానారెడ్డితో పాటుగా కేశవ రావు సేవలు వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. కాగా, బీఆర్ఎస్ సభలోనూ మాజీ సీఎం కేసీఆర్ ఇదే అంశం పైన తన అభిప్రాయం వెల్లడించారు. శాంతి చర్చలు జరగాలని మావోయిస్టులు డిమాండ్ చేస్తున్నారని, శాంతి చర్చలు జరపాలని..కాల్పుల విరమణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నేతగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని సభలో కేసీఆర్ ప్రకటించారు. సీఎం రేవంత్ సైతం మావోయిస్టుల సమస్యను శాంతిభద్రతల అంశంగా పరిగణించడం లేదని, ఇదొక సామాజిక అంశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. మావోయిస్టులు డిమాండ్ చేస్తున్న శాంతి చర్చలు, కాల్పుల విరమణపై తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నట్లైతే మిగిన రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా దీని ప్రభావం పడనుంది. మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా త్వరితగితిన స్పందిస్తే శాంతి చర్చల అంశం తెరమీదకు రానుంది. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటంతో శాంతి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇప్పుడు తమ వద్దకు వచ్చిన ప్రతిపాదనలు పార్టీ అధినాయకత్వానికి నివేదిస్తామని రేవంత్ స్పష్టం చేసారు.

## తాలిబాన్ నేతలతో భారత అధికారుల భేటీ!

మొదటి పేజి తరువాయి



ఇటీవలి ప్రాంతీయ పరిణామాల చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యత, వీసా విధానాలను క్రమబద్ధీకరించడం, ప్రతినిధి బృందాల మార్పిడిని ప్రోత్సహించడం, వివిధ రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఇరు దేశాల అధికారులు ప్రస్తావించారు. అలాగే జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్‌తో మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి, రెండు దేశాల మధ్య ప్రజల రాకపోకలను సులభతరం చేయాలని కోరారు. వ్యాపారవేత్తలు, రోగులు, విద్యార్థులకు వీసా జారీ ప్రక్రియలను సులభతరం చేయాలని భారత్ ను అభ్యర్థించారు. వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలనే ఆశాభావాన్ని భారత రాయబారి ఆనంద్ ప్రకాష్ వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్తాన్‌కు భారత్ తన సహాయాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించారు. గతంలో నిలిపివేసిన కొన్ని కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడానికి ఇండియా ఆసక్తి చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం


నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలకు సీఎం చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం

“ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబాద్, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిది” అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో



ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు చేస్తున్న మంచి పనులను గురించి కూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు” అని చంద్రబాబు పేర్కొన్నారు.

హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు

“అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకెళుతున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వే జోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం” అని ముఖ్యమంత్రి చెప్పారు.

లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ

“రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. 175 నియోజకవర్గాల్లోనూ రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి చేసి ‘వన్ ఫ్యామిలీ... వన్ ఎంట్రప్రెన్యూర్’ సాకారం దిశగా అడుగులు వేస్తాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. రామాయపట్నంలో ఎరైన్-కో, అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతున్నాయి. మిట్టల్ ప్లాంట్ పూర్తయితే రెండు స్టీల్ ప్లాంట్లు, దేశంలోనే ఎక్కువ స్టీల్ ఉత్పత్తి చేసే జిల్లాగా ఉమ్మడి విశాఖ రికార్డు సృష్టిస్తుంది. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. రాయలసీమకు బెంగళూరు, హైదరాబాద్ అనుసంధాన హైవేలు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉంటాయి. తద్వారా లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ మారుతుంది” అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్మితా సబర్వాల్ సహా 20 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన యంత్రాంగంలో ఆదివారం నాడు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 21 మంది అధికారులకు కొత్త పోస్టింగులు ఇవ్వగా, కొందరికి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ బదిలీల్లో పలువురు సీనియర్ అధికారులు ఉండటం గమనార్హం. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) కమిషనర్ గా పనిచేస్తున్న ఇలంబర్తి కె. ను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) పరిధిని పర్యవేక్షించే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా ఉన్న ఆర్ వి కర్ణన్ ను జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ గా నియమించారు. ఇటీవల సోషల్ మీడియా పోస్ట్ వివాదంతో వార్తల్లో నిలిచిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. ప్రస్తుతం ఆమె యువజన సర్వీసులు, పర్యాటకం, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీ అయినప్పుడు కూడా ఆమె ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగానే పనిచేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయేష్ రంజన్ కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆయన్ను ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం (ఇండస్ట్రీ - ఇన్వెస్ట్ మెంట్ సెల్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీఈఓగా నియమించారు. అలాగే, యువజన సర్వీసులు, పర్యాటకం, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, పురావస్తు శాఖ డైరెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ను పరిశ్రమలు, వాణిజ్య శాఖతో పాటు ఐటీ, క్రీడా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేశారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్ స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ గా ఉన్న డాక్టర్ శశాంక్ గోయల్ ను సుపరిపాలన కేంద్రం (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) వైస్ చైర్మన్ గా నియమించారు. ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ గా కూడా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఎం. దాన కిషోర్ ను కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. దీంతో పాటు కార్మిక శాఖ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా కూడా ఆయన పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డిని సీఎంఓలోని ఇండస్ట్రీ - ఇన్వెస్ట్ మెంట్ సెల్ అదనపు సీఈఓగా బదిలీ చేశారు. మూసీ రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ టి.కె.శ్రీదేవిని హెచ్ఎండిఏ పరిధి బయట ఉన్న మున్సిపాలిటీల వ్యవహారాలు చూసే పురపాలక శాఖ కార్యదర్శిగా నియమించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల కమిషనర్, డైరెక్టర్ గా ఆమె పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు. ఇంకా, ఎస్ హరీష్ ను జెన్ కో సీఎండీగా, ఎస్ సంగీత సత్యనారాయణను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా, ఎస్ వెంకటరావును దేవాదాయ శాఖ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు ఇతర అధికారులకు కూడా కొత్త పోస్టింగులు, అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ సిలిండర్!

## వెలుగు అధికారుల సమీక్ష సమావేశంలో- మంత్రి స్వామి వెల్లడి



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండల పరిధిలోని టీ నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం వెలుగు అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళల అభివృద్ధికి వెలుగు అధికారులు కృషి చేయాలన్నారు. బ్యాంకుల ద్వారా అందించే రుణాలు డ్వాక్రా మహిళా సంఘాలకు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతాం అఖిలపక్ష సమావేశంలో ఎంపి బీకే పార్థసారథి






శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): కరువు సీమ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సీ ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర హోం శాఖ దృష్టికి తీసుకువెళ్తామని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి తెలిపారు. ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనంతపురం పట్టణంలోని జడ్పీ హాల్లో సిపిఐ నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ ఆర్ డి టి ఎఫ్ సీఆర్ ఏ రెన్యువల్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడంతో ఆర్ డి టి సంస్థకు రావలసిన నిధులు నిలిచిపోయినందున సిపిఐ నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరగడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు.ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని కోరారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ లు రాయలసీమలో వెనుకబడిన జిల్లాలు ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్ టి టి సంస్థ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డిటి సంస్థ సమస్యను తప్పకుండా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ అఖిలపక్ష సమావేశంలో ఎంపీలు బి కే పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, సిపిఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీ విజయం మీ కృషితోనే - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్) : ధర్మవరం ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్స్ విడుదలైన ఈ శుభ సందర్భంలో, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసేందుకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ తరపున, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నోటిఫికేషన్స్ వెలువడిన నేపథ్యంలో, కొంతమంది దళారులు, బ్రోకర్లు "మేము మంత్రి తో మాట్లాడతాం, ఉద్యోగాలు ఇప్పిస్తాం" అంటూ డబ్బులు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. ఎవరూ కూడా వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీ పరీక్షలు పూర్తిగా ట్రాన్స్పరెంటుగా, మెరిట్ ఆధారంగా జరుగుతాయని స్పష్టం చేశారు. మీరు మీ చదువుతో, మీ కృషితో ఉద్యోగాలు సాధించాల్సిన అవసరం ఉందని, దళారీలను నమ్మకుండా స్వయంకృషితో విజయాన్ని అందుకోవాలని కోరారు. అదే విధంగా, మంత్రిగారి కార్యాలయం పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు, అధికారులను భ్రష్టుపట్టించే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల గురించి వెంటనే మాకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తురు. ల్యాండ్ గ్రాబింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా మంత్రి పేరు ఉపయోగించినా, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హెచ్చరించారు. అవిశ్రాంతంగా ప్రజలకు సేవ చేయడం మాత్రమే మంత్రి కార్యాలయ ధ్యేయమని, డబ్బుకు ముడిపడి చేసే వ్యవహారాలకు చోటు లేదని స్పష్టం చేశారు.చివరిగా, మళ్లీ ఒకసారి యువతీ యువకులకు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి దళారీల మాయలో పడకండి, నిజాయితీతో ప్రయత్నించి విజయాన్ని సాధించండి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే మాకు తెలియజేయడని హరీష్ బాబు పేర్కొన్నారు.

## కాశ్మీర్ ఉగ్ర దాడి నిరసనగా నంద్యాల అడ్వకేట్ ల ర్యాలీ.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): కోర్ట్ విధులకుహాజరు కాకుండా నంద్యాల బార్ అసోసియేషన్ నుండి ఏప్రిల్ 28వ తేదీ సోమవారం ఉదయం 10-30 గంటలకు అడ్వకేట్స్ అందరూ కోటు వేసుకొని నిరసన ర్యాలీగా టూ టౌన్ పోలీస్ సర్కిల్ వరకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. కాశ్మీర్ లోని పహాల్గం లో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన భారతీయులకు ఆత్మ శాంతి కలగాలని వారి కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నంద్యాల బార్ అసోసియేషన్ మద్దతును ప్రకటించారు. ఏప్రిల్ 28వ తేదీ సోమవారం (అబ్స్టైన్ ) కోర్ట్ విధులకుహాజరు కాకుండా దూరంగా ఉండాలని బార్ అసోసియేషన్ తీర్మానించారు.

## వ్యవసాయ శాఖ కబంధ హస్తాల నుంచి ఉద్యాన శాఖను కాపాడాలి: గ్రామ ఉద్యాన సహాయకులు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): వ్యవసాయ శాఖ కబంధ హస్తల నుంచి ఉద్యానశాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని, కార్యాచరణంలో బాగంగా సోమవారం నిరసన తెలియజేస్తూ జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజుకు వినతి పత్రం అందుచేశారు. వ్యవసాయ శాఖ సామాజిక మాధ్యమాల నుంచి వైదొలగడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ జేఏసీ సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ పేరుకు తాము ఉద్యాన సహాయకులమైనప్పటికీ తమపై పెత్తనమంతా వ్యవసాయ శాఖ అధికారులేదనన్నారు. తమకు వ్యవసాయ శాఖ పనులను అప్పగించడంతో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నామని తెలిపారు. ఆరేళ్లుగా ఎటువంటి పదోన్నతులు, బదిలీలు లేవని, అధిక ఒత్తిడికి గురవుతూ ఉద్యాన సహాయకుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వానికి తమ గోడును వినపించుకున్నామన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉద్యాన సహాయకులను మాతృశాఖలో విలీనం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

## పుష్కలంగా నీరు.. కష్టాలు తీరు

### - కూటమి ప్రభుత్వ కల వాటర్ గ్రిడ్

### - వాటర్ గ్రిడ్ ట్యాంకుల ఏర్పాటుకు 75 కోట్లు నిధులు మంజూరు



-రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): జీవనది గడ్డయైన కృష్ణానది చెంతనే ప్రవహిస్తూ చుట్టూ నీరు ఉన్నా తాగడానికి గుక్కెడు నీళ్లు కరువు. అందుకే తాగడానికి నీరు కొనుగోలు చేసుకుంటున్నారు. రక్షిత మంచినీరు లభ్యం కాకపోవడంతో ఈ సమస్యను అధిగమించడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం వాటర్ గ్రిడ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. పైపులైన్ల ద్వారా గ్రామాలకు నీరు తరలించేందుకు టీడీపీ ప్రభుత్వం సన్నాహాలు చేసి ప్రణాళికలు రూపొందించింది. అంతలో ప్రభుత్వం మారిపోయి వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాటర్ గ్రిడ్ పథకాన్ని కుదించారు. ఈ పథకానికి వైసీపీ ప్రభుత్వం కనీసం నిధులు కూడా మంజూరు చేయకపోవడంతో పనులకు నోచుకోవడం లేదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజల ఆశలు చిగురించాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న సంకల్పంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రిజర్వాయర్లు నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలన్న లక్ష్యంగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మండలంలోని పలు ప్రాంతాల ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించేందుకు అడుగులు పడుతున్నాయి. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుకు భూమిని సేకరించనున్నట్లు ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. ఈ మేరకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా వాటర్ గ్రిడ్ ఏర్పాటుతో ప్రజలకు తాగునీరు అందించడానికి మండలానికి రూ. 75 కోట్లు నిధులు మంజూరయ్యాయి. స్థలాలను పరిశీలించేందుకై సోమవారం నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ బృందం మండలంలోని గోలి, మిట్టగుడిపాడు, పాల్వాయి, పశర్లపాడు, తుమ్మకోట గ్రామాల్లో పర్యటన చేసి అనువైన స్థలాల ఎంపికను పరిశీలించారు.

## అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్, (శుభోదయం న్యూస్): మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11 పోలీస్ బెటాలియన్ మూడవ గేటు వద్ద సోమవారం ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ద్విచక్ర వాహంలో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సిద్ధవటం మండలం కమ్మపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఎం సుశాంత్, కల్లూరి కళ్యాణీలు ఇరువురు కడపలోని కళాశాలకు సోమవారం స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంలో ప్రయాణించారు వీరు బాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ మూడవ గేటు వద్దకు రాగానే బెటాలియన్ లో నుంచి ఒక విద్యార్థి సైకిల్ పై బయటికి వచ్చారు సుశాంత్ అతని తప్పించిపోయి అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న అరుగు ను ఢీకొని బోల్తా పడ్డారన్నారు ఈ ప్రమాదంలో సుశాంత్ కు రెండు కాళ్లు విరిగాయి కళ్యాణికి తలకు గాయాలు అయ్యాయని గాయపడ్డ ఇరువురి నీ కడప ప్రైవేటు వైద్యశాలకు తరలించాలని స్థానికులు తెలియజేశారు జరిగిన ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి - అధికారులను కోరిన ప్రజలు



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్, (శుభోదయం న్యూస్): మహబూబ్ నగర్ కాలనీ మహిళలు ఆవేదనతాగు నీరు సమస్య పరిష్కారం చేయాలని మహబూబ్ నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని మాధవరం,1 మహబూబ్ నగర్ గ్రామంలో గత 15 రోజుల నుండి త్రాగునీరు రావడంలేదని ఆ ప్రాంతం మహిళలు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నేత ఆ ప్రాంతానికి వెళ్లి నీటి సమస్యపై ఆ ప్రాంత వాసులతో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ సమస్య పరిష్కరించాలని డిపిఓ రాజ్యలక్ష్మి ఆదేశించారని నీటి సమస్య పరిష్కారం కోసం ఏ ఈ గురు ప్రసాద్ దృష్టికి సమస్య తీసుకెళ్లి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు ముస్లిం మైనారిటీ నేత డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ వేసవికాలంలో నీటి సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గన్నవరం సర్పంచ్ ఆధ్వర్యంలో చెంచులు కాలనీలో డ్రైనేజీ పూడిక తీసి పక్కా డ్రైన్ నిర్మాణం



గన్నవరం, నియోజవర్గం ఇంచార్జ్ - సురేష్, ఏప్రిల్ 28 (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలంలోన చెంచుల కాలనీలో సోమవారం డ్రైనేజి పూడిక తీసి పక్కా డ్రైన్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య-నాగేశ్వరరావులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు గత నలభై ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధి లేకుండా మరుగున పడిన డ్రైనేజికి మహర్దశ కలిగిందని, పక్కా డ్రైనేజీ నిర్మాణానికి పంచాయతీ నిధుల ద్వారా డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి చెయ్యాలన్నదే ఉద్దేశంగానే ముందుకు వెళ్తున్నట్లు సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మీసాల శ్రీనివాసరావు, లక్కా ప్రసాద్, ఎంపీటీసీ రంగారావు, వేణు, నాగరాజు, జనసేన నాయుకులు రవి వర్మ, కాంట్రాక్టర్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అయిన శాంతి చర్చల కమిటీ నేతలు



తెలంగాణ స్టేట్ బీర కడిదెల రామారావు (శుభోదయం న్యూస్): మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి.కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రి ని కోరిన నేతలు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ శాంతి చర్చల కమిటీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి నక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతిభద్రతల అంశంగా పరిగణించదు.గతంలో నక్సలైట్ల తో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డి కి ఉంది.ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటాంమంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం.

## చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి చిత్ర కళా తరగతులు ప్రారంభం...





మంచిర్యాల జిల్లా, శుభోదయం న్యూస్:మంచిర్యాల జిల్లా కేంద్రంగా ప్రముఖ చిత్రకారుడు మరియు ఆర్ట్ టీచర్ చిప్పకుర్తి శ్రీనివాస్ బిఎఫ్ఏ నెలకొల్పిన చిత్రకళా శిక్షణ సంస్థ చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో చిన్నారులకు చిత్ర కళలో మెళకువలు నేర్పించే దిశగా చిత్ర కళా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు... ఈ తరగతులు మే నెల 1వ తేదీ నుండి 30 తేదీ వరకు. కొనసాగే ఈ తరగతుల్లో డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్స్, తయారీ ఇలా అనేక వర్క్స్ లో శిక్షణ ఇస్తూ కావలసిన డ్రాయింగ్ సామాగ్రి అందిస్తామని అన్నారు... పిల్లలలో దాగి ఉన్న కళను గుర్తించి ప్రోత్సహించాలని పిల్లల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు... వేసవి సెలవులను సద్వినియోగము చేసుకునే విధంగా మే ఒకటవ తేదీ నుండి మంచిర్యాల బస్ స్టాండ్ సమీపంలో గల వివేకవర్ధిని డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు... ఇతర వివరాలకు 9908149591 లో సంప్రదించాలని తెలిపారు...

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న యువకుడు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలకేంద్రంలో జీవితం పై విరక్తి చెంది ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు.స్థానిక ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన బుత్పల్లి మహేష్ 27 అనే యువకుడు గత కొంత కాలంగా మద్యానికి బానిసై రోజు ఇంట్లో గొడవపడుతూ ఉంటాడు అని ఆదివారం రాత్రి కూడా తన తల్లితో గొడవ పడ్డట్టు తెలిపారు ఇంతలోనే ఇంట్లో ఎవరూ లేని సమయంలో లో ఫ్యాన్ కు తాడుతో ఉరేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్టు తెలిపారు మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజమౌళి కుటుంబసభ్యులకు పీతల సుజాత, మూల్పూరి సాయి కళ్యాణి పరామర్శ



గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ , ఏప్రిల్ 28( శుభోదయం న్యూస్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి, అడుసుమిల్లి రాజమౌళి బావ ఆలపాటి వెంకటేశ్వర్లు ఈనెల 18వ తేదీన అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచారు. ఈసందర్భంగా సోమవారం నాడు కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, అత్కురు గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వహించిన స్వర్గీయ ఆలపాటి వెంకటేశ్వర్లు పెద్దకర్మ వైకుంఠ సమారాధన కార్యక్రమంలో మాజీ మంత్రి, పీతల సుజాత , తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఏపీలో బార్ షాప్ యాజమాన్యంకు కిక్కిచ్చే న్యూస్



గన్నవరం:నియోజకవర్గ ఇన్చార్జ్:సురేష్ (శుభోదయం:న్యూస్ )ఏపీలో మందుబాబులకు కూటమి ప్రభుత్వం కిక్కిచ్చే న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో త్రీస్టార్ సహా ఆపై స్థాయి హోటళ్లలో వార్షిక బార్ లైసెన్స్ ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీని ప్రభుత్వం భారీగా తగ్గించింది. రూ.66.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హోటల్స్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఫీజును తగ్గిస్తూ ఆదేశాలిచ్చింది. సెప్టెంబర్ 1 నుంచి తగ్గించి ఫీజులు అమల్లోకి రానున్నాయి.

## పింగళి విగ్రహాన్ని నిర్లక్ష్యం గా వదలివేయటం బాధాకరం : విప్ యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్): మచిలీపట్నంజాతీయ పతకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహాన్ని నిర్లక్ష్యం గా వదలివేయటం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ వద్దగల భారతమాత ముద్దుబిడ్డ తివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహాన్ని వెంకట్రావు సోమవారం మధ్యాహ్నం వెంకట్రావ్ సందర్శించారు. మువ్వన్నెల పతాకం రెపరెపలకు ప్రతి భారతీయుడు పులకించి పోతాడని, అటువంటి త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య చరిత్ర నేటి తరాలకి తెలియాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ మహనీయుడు విగ్రహన్ని సరైన ప్రదేశం లో ఉంచి విగ్రహానికి నూతన సొబగులు అద్దాలని అధికారులను కోరారు. రాష్ట్ర చరిత్ర కృష్ణాజిల్లా మహనీయుల విగ్రహాలు కృష్ణాజిల్లాలో మచిలీపట్నంలో నెలకొల్పాలని భావితరాలకి తెలియజేసే విధంగా నిర్మించాలని ఆయన ఎప్పటినుండో ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అని తెలుగుజాతి కీర్తిని శాశ్వతంగా నిలిపిన జాతీయ పతాక రూపశిల్పి విగ్రహం మచిలీపట్నంలో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ ను కోరారు. ఈ కార్యక్రమం లో ఏపీయుడబ్లీయుజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తున్న యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గంలో ఇంచార్జ్ – సురేష్ (శుభోదయం:న్యూస్): చదువు ద్వారానే వ్యక్తిగత అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ హనుమాన్ జంక్షన్ : కేవలం చదువుకోవడం ద్వారానే వ్యక్తిగతంగా ఉన్నత స్థానాలకు చేరుకోవడంతోపాటు సామాజికంగానూ తగిన గుర్తింపు తెచ్చుకోవచ్చని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఉద్బోధించారు.హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో **2024 – 25** విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన కె. చరణ్ (ప్రథమ స్థానం),జి. రామ్ చరణ్ (ద్వితీయ స్థానం)లో, డి.ధీరజ్ కుమార్, టి.పూజ లు (తృతీయ స్థానం )లో నిలిచారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డ ను కలవగా విద్యార్థులను అభినందించిన అయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. చదువు మనిషి జీవిత గమనాన్ని మార్చేస్తుందని, మంచి చదువులు చదువుకుంటున్నారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరీక్ష వ్రాసిన విద్యార్థులందరూ చక్కని ఫలితాలను సాధించారని, **11** మంది విద్యార్థులు **580** కి పైగా మార్కులు సాధించగా,**34** మంది విద్యార్థులు **550** కి మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేష్ ఎమ్మెల్యే వెంకట్రావ్ కు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎ.జీ ఎం. పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ సి.హెచ్.ఉదయ భాస్కర్, ఏలూరు జోనల్ అకడమిక్ కో–ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, డీన్ మౌలాలి, సి బ్యాచ్ ఇంచార్జ్ మురళి, ప్రైమరీ ఇంచార్జ్ చిన్న రంగ, విద్యార్థుల తల్లిదండ్రులు తుమ్మల మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన





గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్:(శుభోదయం న్యూస్ )సందర్భంగా ఏర్పాట్లు, భద్రతా అంశాల పై గన్నవరం విమానశ్రయంలో ప్రభుత్వ విభాగాల అధికారులు, విమానశ్రయ అధికారులతో సమీక్ష చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నమెంట్ ( పొలిటికల్) జనరల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీ ముఖేష్ కుమార్ మీనా గారు. కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే బాలాజీ గారు , జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అడిషనల్ డీజీ ( లా అండ్ ఆర్డర్ ) మధుసూదన్ రెడ్డి గారు, ఐజి అశోక్ కుమార్ గారు, జిల్లా శ్రీ గంగాధర రావు గారు విమానశ్రయ డైరక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

## బాల బాలికలతో పుస్తక పఠనం చేస్తున్న గ్రంధాలయాధికారి చంద్రశేఖర్

### పుస్తక పఠనంతో విజ్ఞానం మెండు



గన్నవరం:నియోజకవర్గ ఇన్చార్జ్:సురేష్ ,ఏప్రిల్ 28 ( శుభోదయం:న్యూస్) పుస్తక పఠనంతో విజ్ఞానం మెండుగా పెంపొందుతుందని ఉంగుటూరు గ్రేడ్–3 శాఖ గ్రంధాలయం అధికారి ఉప్పలపాటి చంద్రశేఖర్ అన్నారు. ఉంగుటూరు శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని, విద్యార్థులచే కథలు చదివించడం,కథల చెప్పించడం క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెరగడంతో పాటు మానసిక,వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. తద్వారా అన్ని రంగాల్లో రాణించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన ను జయప్రదం చేయండి యార్లగడ్డ.



గన్నవరం: నియోజకవర్గ ఇంచార్జ్ సురేష్ (శుభోదయం: న్యూస్ ) నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు సమిష్టి గా పనిచేసి వచ్చేనెల 2వ తేదీ దేశప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపు నిచ్చారు. ప్రధాని పర్యటన ను జయప్రదం చేసెందుకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులు, కూటమి నేతలతో సోమవారం సాయంత్రం గన్నవరంలోని తన కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుండి సుమారు 20 వేలమంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. సభకు ప్రజలను తీసుకువెళ్లే వాహనాల్లో అందరికీ సరిపడా తాగునీరు, ఆహారం ఉంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ముల్పూరి సాయికళ్యాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చలమలశెట్టి రమేష్, బీజేపీ రైతుమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాయకులు దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, బొప్పన హరికృష్ణ, పుట్టా సురేష్, జాస్తి శ్రీధర్, శేషుకుమార్, వేములపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, ఎండివో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## : నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రదానం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న బాలకృష్ణ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): తెలుగు సినీరంగంలో అగ్రనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ పురస్కారాల ప్రదానం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా పద్మభూషణ్ అవార్డును బాలకృష్ణ అందుకున్నారు. బాలకృష్ణ వెంట ఆయన అల్లుడు,రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. కేంద్రప్రభుత్వం జనవరి 25న పద్మ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్,113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. సినీ పరిశ్రమలో గత ఐదు దశాబ్దాలుగా నటనలో అందిస్తున్న సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం బాలకృష్ణను పద్మభూషణ్‌కు ఎంపిక చేసింది. 'తాతమ్మ కల' (1974) సినిమాతో ఆయన వెండితెరకు పరిచయ మయ్యారు.14 ఏళ్ల వయస్సులో తండ్రి రామారావుతో కలిసి ఆయన నటించారు. 'సాహసమే జీవితం' సినిమాతో హీరోగా మారారు.100కు పైగా సినిమాలు చేశారు. ఇటీవల అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్ మూవీస్‌గా నిలిచాయి ప్రస్తుతం 'అఖండ 2' సినిమా చేస్తున్నారు. ఆయన హిందూపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్నారు.



## మానవతా సే వా సంస్థ సేవలు విస్తరించాలి...



ఒంగోలు, శుభోదయం న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, ఒంగోలు శాఖ సమావేశం ఈరోజు ఒంగోలులోని సర్వజన ఆరామ క్షేత్రము నందు ఒంగోలు శాఖ అధ్యక్షులు కె. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినది సంస్థ కన్వీనర్ మారెళ్ళ సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలని మరణించిన వారికి అంతిమయాత్ర వాహనం ఫ్రీజరీ బాక్సులు ఉచితంగా అందించాలని పేదలకు ఆర్థికంగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు మానవత సంస్థ సభ్యత్వం చేర్పించాలని తెలిపారు . సంస్థ కోశాధికారి భోగి రెడ్డి మాట్లాడుతూ సమావేశం నందు సంస్థ జమా ఖర్చులు గత కార్యక్రమాల సమీక్ష సమావేశం నందు తెలిపారు. మానవతా సేవలు పూర్తిస్థాయిలో చేస్తున్నందుకు ప్రజలు అభినందిస్తున్నారు అని ఒంగోలు నగర ప్రజలు బాక్సులు ఉచితంగా కావలసినవారు ఈ క్రింది ఫోన్ నంబర్స్ లో 9441049575,9440338266 సంప్రదించాలని సంస్థ చైర్మన్ తమటం రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ఉపాధ్యక్షులు శరభలింగాచారి, కార్యదర్శి డి. చంద్రశేఖర్, కమిటీ సభ్యులు మంగళగిరి నరసింహారావు చౌదరి. తన్నీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్లో వ్యక్తి దారుణ హత్య



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్– 28: పట్టపగలే వ్యవసాయ మార్కెట్లో అందరూ చూస్తుండగానే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి మరో వ్యక్తిని అతి కిరాతకంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్లో ఈ ఘటన చోటు చేసుకుంది.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పోలం కుమార్ ను. ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి దారుణంగా హత్య చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడి తో పాటు ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. హత్యకు గల పూర్తి కారణాలు తెలియా ల్సి ఉంది.

## : నిరుపేద కుటుంబానికి 31,828 /రూ ఆర్థిక సహాయం

### దాతల ద్వారా ఆర్థిక సహాయం సేకరించిన పులి రాజశేఖర్



శుభోదయం న్యూస్, సంగెం:ఇటీవల క్యాన్సర్ వ్యాధి తో సంగెం గ్రామానికి చెందిన వల్లాల లింగమూర్తి మరణించడంతో ఆ పేద కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని తెలుసుకుని వాట్సాప్ గ్రూప్ ద్వారా పులి రాజశేఖర్, వివిధ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం చేయాలని విన్నవించుకోగా గ్రామాల్లో, దాతల సహకారంతో విరాళాలు సేకరించి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం 31,828/రూ సేకరించి మృతుడు భార్య సుజాత, కూతురుఅక్షయ లకు మొత్తం డబ్బులు అందజేశారు. పులి, రాజశేఖర్ ను మండల కేంద్రంలో పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో దాతలు మాజీ సర్పంచులు కందకట్ల నరహరి, గుండేటి కుమారస్వామి,గుండేడి బాబు, మాజీ ఎంపిటిసి, పులి వీరస్వామి,మాజీ ఉప సర్పంచ్ కక్కర్ల శరత్ బాబు, మరియు గౌడ సంఘం అధ్యక్షులు ఆగపాటి రాజు, పులి రాజు, ఇప్పకాయలవిజయ ప్రకాష్ మెట్టిపెల్లి చిన్నస్వామి, జూలూరి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతన్నలు ధర్నా

### -ధర్నాకు మద్దత్తుగా పాల్గొన్న సిపిఎం పార్టీ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అకాల వర్షం వల్ల రైతన్నలు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను,ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా హమాలీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని వెంటనే హమాలీల కొరతను నివారించాలని లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,రైతులు రాచకొండ కిష్టయ్య,శీల పాండు,తోటకూరి ఇస్తారి,రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవ సమితి ఆధ్వర్యంలో ఇంటింటా భగవద్గీత ప్రచారం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) సోమవారం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు 100 మంది ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించినటు వంటి 101 త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథములు ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం 28-04-2025 నుండి 06-05-2025 వరకు తొమ్మిది రోజులు గోదావరిఖని మండల కేంద్రంలో ప్రజలకు త్రైత సిద్ధాంత




భగవద్గీత పైన అవగాహన కల్పిస్తూ గ్రంథ పరిచయం చేయడం జరుగుతున్నది ఇట్టి నిర్వాహణ భగవద్గీత భక్తియోగం పదవ శ్లోక ఆధారంగా త్రైతసిద్ధాంత ఆదికర్త ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో జరుగుచున్నది ప్రజలంతా అసలైన ఆధ్యాత్మిక భావంతో జ్ఞానం కలిగి జీవించాలన్నదే ముఖ్య ఉద్దేశంగా కమిటీ అధ్యక్షులు దేవేంద్ర రాజు సభ్యులు రామరాజు నాగిరెడ్డి సంతోష్ నాగరాజు లక్ష్మీనారాయణ సాయిరాజు లత లలితా జయమ్మ కవిత చంద్రకల డీ జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ బుదారపు ప్రసాద్ తదితరులు వాక్యానించడం జరిగినది

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన షెడ్యూల్




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్)ఏప్రిల్ 29 ఉ.10.00 గం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మార్కండేయ కాలనీ శాఖ, రమేష్ నగర్ శాఖ.లక్ష్మీ నగర్ శాఖ,ఏప్రిల్ 30 ఉ. 10.00 గం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ,బ్యాంక్ ఆఫ్ ఇండియా జ్యోతి నగర్ శాఖ, హెచ్ డి ఎఫ్ సి , రామగుండం శాఖ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , గోదావరిఖని శాఖ ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటు మిగిలిన అన్ని ఇతర బ్యాంకు శాఖలు.అభ్యర్థులు ఒరిజినల్ పాన్ , బ్యాంక్ పాస్ బుక్ , ఆధార్, ఆహార భద్రత కార్డు/ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో షెడ్యూలు ప్రకారం హాజరు కావాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), కమీషనర్(ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఒక ప్రకటన లో కోరారు.

## : చరిత్రలో నిలిచిపోయ్యేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు

రామగుండం మాజీ శాసనసభ్యులు

పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గారి సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రి గా చేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి,బోడ్డు రవీందర్ ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు,మెతుకు దేవరాజు, నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న ఆవునూరి వెంకటేష్ కర్రీ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత వెలుగు జాతీయ అవార్డు అందుకున్న కాంపల్లి సతీష్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అవార్డుల ఎంపికలో మానవత వెలుగు జాతీయ అవార్డును కాంపల్లి సతీష్‌కు అందించారు. కాంపల్లి సతీష్ నాగార్జున యువసేన సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షునిగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గత 25 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలతో మమేకమై తన వంతు సహాయం చేస్తూ ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరమైన వారికి 18 సార్లు రక్తదానం చేసి, ప్రజలకు




అన్నదాన కార్యక్రమాలు చేపట్టి, వృద్ధాశ్రమం, అనాథ పిల్లల ఆశ్రమాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక సార్లు అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీతోపాటు కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్నదాన కార్యక్రమాలతో పాటు మాస్కుల, శానిటైజర్ల, బియ్యం, కూరగాయల, నిత్యవసరాల సరుకులు పంపిణీ చేస్తూ ప్రజలకు కరోనా విషయంలో అవేర్నెస్ కల్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, వారు కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాల ద్వారా వారికి కరోనా వచ్చిన వారు చేసిన సేవా కార్యక్రమాలతోనే కరోనాను జయించారని కొనియాడుతూ, ప్రజలకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తూ మంచి మానవత్వం కలిగిన వ్యక్తిగా భావించి వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు ఉగాది పురస్కారం 2025 మానవత వెలుగు జాతీయ అవార్డును గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు డాక్టర్ సురభి శ్రీధర్, తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్దంపేట శంకర్ గౌడ్, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మివాణి, లయన్స్ క్లబ్ నిర్వహకులు రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ అవార్డు కాంపల్లి సతీష్ అందుకోవడం పట్ల సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక నాయకులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమాజంలో ప్రజలకు మంచి చేసే వారిని గుర్తించి ఈ అవార్డులను అందజేయడం హర్షనీయమని అన్నారు. కాంపల్లి సతీష్‌కు ఈ అవార్డు రావడమంటే మా అందరికీ వచ్చినట్లేనని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంపల్లి సతీష్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కారణమైన తనతో కలిసి నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు, సిని హీరోల అభిమాన సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ అందరి కృషితోనే తనకు మానవతావాదిగా గుర్తించి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఈ జాతీయ అవార్డును అందించిందని, ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు తానుంత ఉన్న కాలం తనవంతు సేవ చేస్తూ శ్రేయోభిలాషులు, మిత్రులు, కుటుంబ సభ్యులను అందరిని గతంలో కంటే ఎక్కువగా సేవా మార్గంలో నడిపిస్తానని తెలియజేస్తూ, ఈ అవార్డు అందజేసిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు డాక్టర్ సురభి శ్రీధర్‌కు, నిర్వహకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదు

### రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష మహాధర్నా లు జయప్రదం చేయండి**




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) తేదీ 28:04:2025 నాడు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 8వ కాలనీలోని సిఐటియు కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. అనంతరం అర్జీ టు పర్సనల్ ఆఫీసర్ అనిల్ కుమార్ గారికి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వేతనాలు పెంచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కెవిశ్వనాథ్, టి సి కే స్, అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ పాల్గొని మాట్లాడుతూలి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది. కోల్ ఇండియా ఒప్పందాల సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుంది. గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది దానిలో భాగంగా ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. మే డే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ముష్కి రామస్వామి, దాముక లచ్చన్న, రవి నాని పాల్గొన్నారు.

## పెద్దపల్లి నుండి గోదావరిఖని కి తిరిగి వస్తుండగా టెన్త్ మెమో పోయినది

రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)గోదావరిఖని పట్టణానికి చెందిన నా పేరు ఎల్. సురేష్ సంజయ్ నగర్ గోదావరిఖని నేను పెద్దపల్లి నుండి తిరిగి వస్తుండగా, నా టెన్త్ మెమో ఎక్కడో పడిపోయింది. ఎవరికైనా తెలిస్తే దయచేసి దొరికినవారు ఈ నంబరు కు తెలుపగలరు

## హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవ సమితి ఆధ్వర్యంలో ఇంటింటా భగవద్గీత ప్రచారం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) సోమవారం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు 100 మంది ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించినటు వంటి 101 త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథములు ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం 28-04-2025 నుండి 06-05-2025 వరకు తొమ్మిది రోజులు గోదావరిఖని మండల కేంద్రంలో ప్రజలకు త్రైత సిద్ధాంత భగవద్గీత పైన అవగాహన కల్పిస్తూ గ్రంథ పరిచయం చేయడం జరుగుతున్నది ఇట్టి నిర్వాహణ భగవద్గీత భక్తియోగం పదవ శ్లోక ఆధారంగా త్రైతసిద్ధాంత ఆదికర్త ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో జరుగుచున్నది



ప్రజలంతా అసలైన ఆధ్యాత్మిక భావంతో జ్ఞానం కలిగి జీవించాలన్నదే ముఖ్య ఉద్దేశంగా కమిటీ అధ్యక్షులు దేవేంద్ర రాజు సభ్యులు రామరాజు నాగిరెడ్డి సంతోష్ నాగరాజు లక్ష్మీనారాయణ సాయిరాజు లత లలితా జయమ్మ కవిత చంద్రకల డీ జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ బుదారపు ప్రసాద్ తదితరులు వాక్యానించడం జరిగినది

## పండరీపూర్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ రుక్మిణీ పాండురంగ విఠలేశ్వర స్వామి వారి దేవాలయానికి వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి.పోచారం ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు, అనంతరం మరాఠీ సంప్రదాయంలో శ్రీ పండరిపూర్ విఠ్ఠలేశ్వరుని భజన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం.పోచారం వెంట ఆలయ కమిటి సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 వ సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలతో సన్మానం చేసి మెమొంటోళ్లు అందజేశారు.ఉపాధ్యాయులు ఆనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు.విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థిని విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటి విద్యార్థులలో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆనాటి రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తేవారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెడుతున్నారని గుర్తు చేశారు.అనంతరం ఆటపాటలతో కార్యక్రమంలో ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 31 సంవత్సరాల తర్వాత కలిసుకునందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య రామయ్య,సోమయ్య,కృష్ణారెడ్డి,ధర్మయ్య,మల్లయ్య,యాదయ్య విద్యార్థులు అరూర్ కిషన్,బచ్చ నర్సింహా,కొత్త




నర్సింహా,పొగులకొండ హరికృష్ణ,కాడిగళ్ల రమేష్,అంబటి నర్సింహా,చిలుముల శ్రీనివాస్ రెడ్డి,ఎస్ శేషు,ధర్మాచారి,చెక్క శ్రీను,అంబటి గోపాల్,బాతరాజు బలరాం,కొవ్వాకుల నర్సింహా,బోడ మార్కండేయ,బత్తుల గంగరాములు,అరిచెర్లపలి నర్సింహా చారి,టి మల్లేశం,మోగిలిచెర్ల శ్రీను,నూతనగంటి రవీందర్,గడ్డం భాస్కర్,ఫైళ్ల రమేష్,జక్కుల లింగయ్య,బీసు శ్రీను,జె శ్రీధర్,అంబటి యాదగిరి,ఫైళ్ల సత్యనారాయణ,కృష్ణ,కేశిరెడ్డి అమిత,జహేదా బేగం,రాధ,బొద్రబోయిన సుజాత,కప్పల మంగమ్మ,గూడెల్లి నీరజ,శారద,రాణి,కోయిగూరి మహాలక్ష్మి,చిలుముల జ్యోతి,డి మంగమ్మ,మంజుల,జక్కుల అలివేల తదితరులు పాల్గొన్నారు.

## : ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి

తక్షణమే మావోయిస్టు పార్టీతో కేంద్ర

ప్రభుత్వం శాంతియుత చర్చలు జరిపాలిసిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ -28: ఆదివాసుల అనసం రాజ్యాంగ విరుద్ధమని,కర్రె గుట్ట ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఏకపక్ష దాడులను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు నిర్వహించాలని సీ పీ ఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా.ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ. మాట్లాడుతూ.చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తుందని ఆయన అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ ఆయన అన్నారు. వేలాది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేసుకుని ఏకపక్ష దాడుల్ని కొనసాగించడం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.అడవి సంపద, ప్రకృతి ఖనిజ సంపద కార్పొరేట్ ఆధిపతులు అంబానీ, ఆదానీలకు అప్పచెప్పే కుట్రలో భాగంగానే ఆదివాసి ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం సరికాదని, శాంతియుత వాతావరణ కోసం ప్రభుత్వం చొరవ చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఐ రాజేశం, కొల్లూరి మల్లేష్ , మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి,గుండేటి మల్లేశం, పైడిపల్లి రమేష్, బి బుచ్చయ్య, బాలకృష్ణ, బాబు, రాయమల్లు, ఎస్ ప్రసాద్, పెరిక మొండయ్య, ఆర్ మల్లయ్య, నారాయణ, వసంత్, గుండు రాజయ్య, బి ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎస్ లలిత, రాజేశ్వరి. కోడిపుంజుల పోచయ్య, సాగర్, సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# 26 రాఫెల్ విమానాల కోసం భారత్-ఫ్రాన్స్‌ల మధ్య ముగిసిన ఒప్పందం




న్యూఢిల్లీ : నేవీ కోసం 26 రాఫెల్-ఎం యుద్ధ విమానాలను అందించేందుకు రూ. 63,000 కోట్ల ఒప్పందంపై సోమవారం భారత్-ఫ్రాన్స్‌లు సంతకాలు చేశాయి. ఫ్రాన్స్ నుండి 26 రాఫెల్ ఎం ఫైటర్ జెట్లు (మెరైన్ వేరియంట్స్) కొనుగోలు చేయడానికి భారత్ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇరు ప్రభుత్వాల మధ్య రికార్డు స్థాయిలో ఒప్పందం కురినట్లైంది. ఒప్పందం ప్రకారం .. 21 సింగిల్ సీటర్ ఫైటర్ జెట్‌లు, నాలుగు ట్విన్ సీటర్ జెట్ ఫైటర్లను 2031 నాటికి అందించే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో ఫ్లీట్ నిర్వహణ, లాజిస్టికల్ సపోర్ట్, సిబ్బంది శిక్షణ ఇవ్వనుంది. నౌసేన్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, నేవీ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ మరియు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థోరీ మాథౌ హాజరయ్యారు. ఐజిఎతో పాటు అనుబంధ ప్రభుత్వ వ్యాపార ఒప్పందాలు కూడా ముగిశాయి. ఈ ఒప్పందంపై సంకతం చేయడానికి ఫ్రెంచ్ రక్షణ మంత్రి భారతదేశాన్ని సందర్శించాల్సి వుంది. కానీ వ్యక్తి గత కారణాల రిత్యా అది వాయిదా పడింది. దీంతో రాఫెల్ ఒప్పందంపై ఇరువరు మంత్రులు ఐజిఎపై రిమోట్‌లో సంతకం చేశారు. ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, 2022 సెప్టెంబర్‌లో వినియోగంలోకి వచ్చిన స్వదేశీయంగా రూపొందించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ల నుండి మిగ్ -29 కె జెట్‌లను భారత నావికాదళం నిర్వహించనుంది.

## మోడీ అఖిలపక్ష సమావేశానికి ఎందుకు హాజరు కాలేదు?




జైపూర్ : పెహల్గామ్ దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ హాజరు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. సోమవారం జైపూర్‌లో జరిగిన సంవిధాన్ ర్యాలీలో ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ.. 'పెహల్గామ్ దాడి తర్వాత జరిగిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ హాజరు కాలేదు. కనీసం దాడి జరిగిన జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి ఆయన వెళ్లలేదు. కానీ రాహుల్‌గాంధీ ఆ రాష్ట్రానికి వెళ్లి.. పెహల్గామ్ ఉగ్రదాడిలో గాయాలపాలైన వారితో మాట్లాడారు. ముందు దేశమే ముఖ్యం. ఇలాంటి సమయంలో అందరూ ఐక్యంగా ఉండాలని నేను వారికి చెప్పదలచుకున్నాను' అని ఆయన అన్నారు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఒక చిన్న టీ అమ్ముకునే వ్యక్తి ప్రధానమంత్రి కాగలిగాడు. దేశంలో ఏ చిన్న సంఘటన జరిగినా.. బిజెపి మాత్రం కాంగ్రెస్‌ని విమర్శిస్తుంది. ఇక బిజెపి నేతలు దేవుని పేరుని ఉచ్చరించడం మర్చిపోతారేమో కానీ.. కాంగ్రెస్‌ని అవమానించడం మాత్రం మర్చిపోరు. మీరు కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టడం ద్వారా ఆ పార్టీని బలహీనపర్చలేరు. లాంటి వాటికి కాంగ్రెస్ భయపడదు అని ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బిజెపిని టార్గెట్‌గా చేసుకుని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఎరువుల భద్రత, ఎన్‌ఆర్ఇజిఎ, విద్య ఇలా మేము అన్నీ ఇచ్చాము. కానీ బిజెపి మాత్రం 56 అంగుళాల ఛాతీగల ప్రజలకు నిరుద్యోగం తప్ప మరేమీ ఇవ్వలేదు. కాంగ్రెస్ చేసిన పనులకు, బిజెపి చేసిన పనులకు చాలా తేడా ఉంది. కాంగ్రెస్ చేసిన పనుల స్థాయికి బిజెపి చేరుకోలేదు. అసలు కాంగ్రెస్‌నే బలంగా ఉంటే.. ప్రభుత్వాన్నే ఏర్పాటు చేసి ఉండేవాళ్లం అని ఖర్గే అన్నారు.

## కెనడా ఎన్నికలు.. ప్రధాని కార్నీ గెలుస్తారా?!




ఒట్టావా : ఏప్రిల్ 28 కెనడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం నుంచి జరుగుతున్న ఈ ఎన్నికల్లో 7.3 మిలియన్ల మంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని రికార్డు సృష్టించినట్లు మీడియా పేర్కొంది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా లిబరల్ పార్టీ, కన్జర్వేటివ్ పార్టీ, జగ్మీత్‌సింగ్ నేతృత్వంలోని న్యూ డెమోక్రటిక్ పార్టీ (ఎన్‌డిపి) పోటీ పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా లిబరల్ పార్టీనే గెలుస్తుందని కెనడియన్ పోలింగ్ సంస్థ (ఇకెఓఎస్) రీసెర్చ్ అధ్యక్షుడు, ఆ సంస్థ వ్యవస్థాపకుడు ఫ్రాంక్ గ్రేవ్స్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా, ఈ ఎన్నికల్లో లిబర్ పార్టీ తరపున ప్రధానిగా మార్క్ కార్నీ పోటీ చేశారు. ఈయన గత ప్రధాని జస్టిన్ ట్రూడ్ రాజీనామా అనంతరం మార్చి 14న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ ఏడాది అక్టోబర్‌లో అక్కడ ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కెనడాపై అత్యధిక పన్నులు విధించడంతోపాటు ఆ దేశాన్ని అమెరికాకు 51వ రాష్ట్రంగా మారుస్తానని హెచ్చరించడంతో కార్నీ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఆయనకు పోటీగా కన్జర్వేటివ్ పార్టీ తరపున పియరీ పోయిలివ్రే పోటీ చేశారు. అయితే లిబరల్ పార్టీ కంటే కన్జర్వేటివ్ పార్టీ ఈ ఎన్నికల్లో వెనుకంజనే ఉందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

## థరూర్ ఎఫెక్ట్? కాంగ్రెస్ నేతలకు అధిష్టానం కీలక ఆదేశాలు




న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేతలకు హైకమాండ్ సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం దాడులపై పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దని స్పష్టం చేసింది. తాజాగా కొందరు కాంగ్రెస్ నేతలు దాడులపై చేసిన వ్యాఖ్యలు పార్టీకి నష్టం చేకూర్చేవి ఉన్నాయని పెద్దలు భావించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 22వ తేదీ మధ్యాహ్నం 2.30గం. ప్రాంతంలో సైన్యం దుస్తుల్లో వచ్చిన ఐదారుగురు ఉగ్రవాదులు.. పహల్గాం బైసరన్‌లోయ పిక్నిక్ స్పాట్‌లో పర్యాటకుల్ని కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఒక స్థానికుడితో సహా 25 మంది టూరిస్టులు కన్నుమూశారు. అయితే ఈ దాడిని పార్టీలకతీతంగా రాజకీయ నేతలు ఖండిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదమే చోటు చేసుకుంది. పహల్గాం దాడి వెనుక నిఘా వర్గాల వైఫల్యం ఉండొచ్చని, ఏ దేశం కూడా వంద శాతం ఇలా దాడులను పసిగట్టకపోవచ్చని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్యలు బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ శశిథరూర్‌పై తీవ్రంగా స్పందించారు. థరూర్ కాంగ్రెస్‌లో ఉన్నారా? బీజేపీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. 'సూపర్ బీజేపీ మ్యాన్'గా మారేందుకు ప్రయత్నిస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఈ పరిణామాలను అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇతర నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేయకుండా ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. ఇద్దరు నేతలను మందలించినట్లు కూడా ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది.

# అమ్మ భాష తెలుగు అమృతమయం




ప్రపంచంలోనే తొలి లిఖిత సాహిత్యం సంస్కృత భాషలో ఉంది. సంస్కృత భాషను అమరవాణి, దేవభాష, సురభాష, గీర్వాణి అని వివిధ పేర్లతో పిలుస్తారు. భారతదేశంలో 2001 లెక్కల ప్రకారం పద్నాలుగు వేల నూటముప్పై మంది సంస్కృతాన్ని మాట్లాడుతున్నారు. ప్రజల వాడుకలోలేని భాషను మృతభాష అంటారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉంది. ప్రజల వాడుకపరంగా మృతభాషగా ఉంది. భారతీయ సాహిత్యమంతా మా యూరోపియన్ గ్రంథాలయంలోని ఒక అలమారులోని ఒక అరతో సరిపోతుంది అన్నాడు మెకాలే. ఈయన భారతీయ ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి, యాజ్ఞవల్క స్మృతి, ఆనాటి మత, సాంఘిక, సామాజిక, ఆచార వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. శాస్త్రీయ విద్యను భారతీయ ప్రజలకు అందించాల్సిన ఆవశ్యకతను గుర్తించి మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రాన్ని 1835లో తయారు చేశాడు. భారతదేశంలో ఆంగ్లేయ విద్యావిధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలసపాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలోనున్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. సాధారణ ప్రజల వ్యవహారంలో లేకపోవడం, అందరికీ విద్య అందుబాటులో లేకపోవడం, సంస్కృత భాషకు దైవత్వం ఆపాదించడం వంటివి సంస్కృత భాష భారతదేశంలో అంతరించడానికి మరికొన్ని కారణాలు. భారతీయ భాషల పుట్టుకను కాల్డ్వెల్ ఆర్య భాష, ద్రవిడ భాషగా నిర్ణయించాడు. విశాల భారతీయ భాషా కుటుంబం ఆధిపత్య ఆంగ్ల భాషా ప్రభావం చేత ఛిన్నాభిన్నమైంది. తెలంగాణ ప్రాంతంలో చారిత్రకంగా సంస్కృత భాష ప్రాచీన కాలంలో ప్రాకృత భాషను మింగేసింది. నిజాం సంస్థానంలో తెలుగు భాషను ఉర్దూ మింగేసింది. ఆధునిక కాలంలో ఆంగ్లం ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రజల నిత్యజీవిత వ్యవహారాలు, విద్యావసరాలు, సాహిత్య సృష్టి, సాంస్కృతిక, చారిత్రక, రాజకీయ, ఆత్మగౌరవ చిహ్నంగా భాష ఉన్నన్ని రోజులు అమృత భాషగా ఉంటుంది. స్వాతంత్ర్యం తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాషాత్మగౌరవం చూపింది మనమే. తెలుగు భాషకు ప్రాచీన హోదా గుర్తింపునకు తెలంగాణ శాసనాలే ఆధారమయ్యాయి. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక వైభవం ఉంది. సంస్కృత భాషకు సమానమైన ప్రాచీన హోదా, రాజ్యాంగ గుర్తింపు ఉంది. ఆధునిక సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమ మేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటుంది. మారగలిగే స్వభావమున్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తి చెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తరువాత రెండవ స్థానంలో ఉంది. సైద్ధాంతికతకు సంబంధించినది భాష అంటాడు హెగెల్. మానవ జ్ఞానాన్ని, అనుభవాలను తరువాత తరానికి అందించేది విద్య. ఇది భావితరానికి చుక్కాని. జ్ఞాన ప్రసారానికి వాహిని భాష. మాతృభాషలో జ్ఞానప్రసారం జరిగితే సృజనాత్మక శక్తి పెరుగుతుంది. దేశవ్యాప్తంగా పన్నెండవ తరగతి వరకు పాఠశాల విద్యగానే పరిగణిస్తారు. తెలుగు రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠి, తృతీయ భాగంగా ఆప్షనల్ సబ్జెకట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృభాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అయినా విద్యావిధానం, ఉపాధి అవకాశాలు, తల్లిదండ్రుల ఆశలపేరుతో ఇన్నాళ్ళు నెట్టుకొచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు బోధించే అధ్యాపకులు మాత్రమే ఉన్నారు. సంస్కృత భాషా బోధనకు అధ్యాపకులు లేరు. తాజాగా ఇంటర్మీడియట్ బోర్డు సంస్కృత భాషను ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా తీసుకునే విద్యార్థుల సంఖ్య, అవసరమయ్యే సంస్కృత అధ్యాపకుల సంఖ్య కోసం విచారిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 2000 సంవత్సరం తరువాత రాష్ట్రంలో విద్య వేగంగా ప్రైవేటీకరణకు గురైంది. కార్పొరేట్ విధానంతో తల్లిదండ్రులను ఆకట్టుకోవడంలో సఫలమైంది. ఇంటర్మీడియట్ విద్య మరింత వ్యాపార గుత్తాధిపత్యంతో ఒకరు ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఇప్పుడు ప్రైవేటు కళాశాలల్లో దాదాపుగా ద్వితీయ భాషగా సంస్కృత భాషనే ఉంది. విద్యార్థులు మార్కుల కోసం తెలుగును కాదని సంస్కృత భాషనే ఎంచుకుంటున్నారనేది బహిరంగ రహస్యం. విద్యలో శాస్త్రీయత ఉండాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం 2020లో కూడా మాతృభాషకే పట్టం కట్టింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆంగ్లాన్ని ప్రథమభాషగా, ద్వితీయ భాషగానున్న తెలుగు స్థానంలో సంస్కృత భాషకు చోటిస్తే తల్లి భాషను శాశ్వతంగా పిల్లల నుండి వేరవుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భాష బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు, చక్కటి సంభాషణా నైపు ణ్యం, సమాచార లేఖనా నైపుణ్యం అలవడుతాయి. మాతృభాష బోధనలో అర్థవంతమైన నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, దేశభక్తి వంటివి అలవడుతాయి.

# వివాదాస్పదమవుతున్న గవర్నర్ వ్యవస్థ




దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కోరాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రి మండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చునేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటీష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైస్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకుని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకత్యంలా మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయనిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్. 1984లో ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారధ్యంలో నరేంద్ర మోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014 నుండి జరుగుతూనే ఉంది. మహరాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్నాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. మన రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

# కమ్ముకొస్తున్న యుద్ధమేఘాలు



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. తమకు జీవనాడి వంటి సింధు జలాల ఒప్పందం నిలిపివేయడం, తమపై ప్రత్యక్షంగా యుద్ధానికి కాలుదువ్వడమేనని పాకిస్థాన్ భగ్గుమంటోంది. దీనికి ప్రతీకారంగా 1972 నాటి సిమ్లా ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన భేటీలో వాఘా బోర్డర్ మూసివేత, వాణిజ్య సంబంధాలు బంద్, వీసాల రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. భారత్‌కు తన గగనతలాన్ని మూసివేసింది. దీనివల్ల మన విమానాలు చుట్టూ తిరిగి రావాల్సిందే. విమానాల దారిమళ్లింపు ప్రయాణికులపై మరింత భారం పడుతుంది. ఏ పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధమేనని ప్రకటించింది. సరిహద్దుల వెంబడి సైనిక దళాల మోహరింపు ఎక్కువ చేసింది. మరోవైపు పాకిస్థాన్ ఎప్పటికీ తేరుకోలేని విధంగా భారత్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. గురువారం ఆక్రమణ్ పేరిట భారత్ సైన్యం భారీ వైమానిక విన్యాసాలు నిర్వహించింది. అత్యాధునిక రఫేల్‌తోపాటు సుఖోయ్ తదితర యుద్ధవిమానాలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి. ఇరుదేశాలూ పోటాపోటీగా అరేబియా సముద్రంలో క్షిపణి పరీక్షలు నిర్వహించాయి. భారత్ నేవీకి చెందిన స్వదేశీ గైడెడ్ క్షిపణి విధ్వంసక నౌక ఐఎన్ఎస్ సూరత్ నుంచి సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఛేదించే క్షిపణిని పరీక్షించింది. 70 కి.మీ పరిధిలో టార్గెట్లను ఛేదించగల మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ (ఎంఆర్ఎస్ఎఎం ను పరీక్షించింది. పాక్ తన గగనతల రక్షణ వ్యవస్థను అప్రమత్తం చేసింది. భారత విమానాల కదలికలను ట్రాక్ చేయడానికి వారి అవాక్స్ నిరంతర నిఘా పెట్టింది. ఉపరితలం పైనుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలను చేపడతామని పాక్ ప్రకటించింది. ఈ మేరకు మిలిటరీ నోటమ్(నోటీస్ టు ఎయిర్‌మెన్/మెరైనర్స్) జారీ చేసింది. ఇక 1972 నాటి భారత్‌పాక్ సిమ్లా ఒప్పందం నిలిపివేస్తున్నట్టు పాక్ ప్రకటించడం దీర్ఘకాలంలో వ్యతిరేక ప్రభావం చూపే అవకాశం ఉంది. 1971లో పాకిస్థాన్ నుంచి విముక్తి కోరుతూ తూర్పు పాకిస్థాన్ ప్రజలు జరిపిన పోరాటానికి పలకగా, భారత సైన్యంపై పాక్‌దాడులకు దిగడంతో ఉభయ దేశాల మధ్య భీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో భారత్ గొప్ప విజయం సాధించింది. అంతేకాదు పాకిస్థాన్‌లోని 13 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని భారత్ స్వాధీనం చేసుకుంది. పర్యవసానంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించిన తరువాత 1972 జులై 2 న భారత్‌పాక్ సిమ్లా ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు ఘర్షణలకు స్వస్తి పలికి స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోవడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఆ సమయంలోనే నియంత్రణ రేఖ ఏర్పడింది. ఇప్పుడు ఈ ఒప్పందాన్ని పాక్ నిలిపివేయడంతో నియంత్రణ రేఖకు కట్టుబడి ఉండాల్సిన పరిస్థితి ఉండదు. ఇప్పటికే నియంత్రణ రేఖ (లైన్ ఆఫ్ కంట్రోల్)ను ఉల్లంఘిస్తూ తరచుగా కాల్పుల సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పుడు నియంత్రణ రేఖ వెంబడి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్స్ సిద్ధంగా ఉన్నాయని నిఘా వర్గాలు వెల్లడించడం గమనార్హం. ఇక్కడ శిక్షణ పొందిన 200 మంది ఉగ్రవాదులు ఏ క్షణమైనా భారత్ సరిహద్దుల్లోకి అక్రమంగా ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారని నిఘా వర్గాల సమాచారం. వీరిలో 115 మంది పాక్ జాతీయులు కాగా, జమ్మూకశ్మీర్‌లోని హిజ్బుల్ ముజాహిద్దీన్, జైష్ ఎ మహ్మద్, లష్కర్ ఎ తొయిబా తదితర ఉగ్రవాద సంస్థలకు చెందిన మొత్తం 60 మంది విదేశీ ఉగ్రవాదులు మరో 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. వీరిని సరిహద్దు దాటించేందుకు పాక్ సహకరిస్తోంది. యుద్ధభయంతో పాకిస్థాన్ బుధవారంనుంచే నియంత్రణ రేఖ వద్దకు సైన్యాన్ని, యుద్ధట్యాంకులను పంపించింది. సరిహద్దుల్లో తన బలగాలను పాక్ పెంచుతోంది. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులతోపాటు బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపుతోంది. జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసింది. ఇటీవల ఎల్‌ఒసి వద్ద పాక్ అనేక ఉల్లంఘనలు జరిపింది. దీన్ని కారణంగా చూపించి భారత్ ఉగ్రస్థావరాలను లక్షంగా చేసుకుని ఆపరేషన్లు చేపట్టే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రవాదులను ఎలాంటి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదన్న దేశప్రజల డిమాండ్ బట్టి పాక్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకోవాలో భారత్ ప్రభుత్వం అవకాశాలను వెదుకుతోంది. ప్రస్తుతం వాయుసేనలో అత్యాధునిక ఫైటర్ జెట్లు, రఫేల్, మిరాజ్ 2000 ఉన్నాయి. వీటిని ఉపయోగించి పాక్‌లోని కీలక సైనిక కార్యాలయాలపై దాడులు చేయాలన్న వ్యూహంలో భారత్ ఉంటోంది. ఈ సమయంలో బాలాకోట్‌పై దాడి తరువాత ఎదురైన అనుభవాలు మళ్లీ ఎదురుకాకుండా చూసుకోవాల్సి ఉంది. మరోవైపు దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేశారు. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే విధులకు హాజరు కావాలని కేంద్ర ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జమ్మూకశ్మీర్ పరిస్థితులపై అన్ని మిలిటర్ లోని విమానాశ్రయంలో సైన్యం రీ విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. శ్రీనగభద్రతను కట్టుదిట్టం చేశారు. మొత్తం మీద రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం కనిపిస్తుండటంతో ఐక్యరాజ్యసమితి స్పందించింది. భారత్‌పాక్ దేశాలు సంయమనం పాటించాలని కోరింది. ఇరు దేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నట్టు అభిప్రాయపడింది. సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత వంటి కీలకాంశాలపై సంయమనం పాటించి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నట్టు పేర్కొంది.

# అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !



ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దా ని "పై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదల వుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది.

అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్చితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహా భారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవ కాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాక పోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మిం చడానికి కాస్త టైమ్ తీసు కుంటాడని తెలు స్తోంది.

రాజమౌళి మహా భారతం పై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

# సినిమా చిత్రం

## అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !




ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దానిపై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదలవుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది. అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్చితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహాభారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవకాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాకపోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మించడానికి కాస్త టైమ్ తీసుకుంటాడని తెలుస్తోంది. రాజమౌళి మహాభారతంపై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

# వేట్టయాన్, ఎంపురాన్ ఇప్పుడు తుడరుమ్!




బాహుబలి - తరువాత తెలుగు సినిమా స్వరూపమే మారిపోయింది. ఆ తరువాత వచ్చిన సినిమాలు కూడా తెలుగు సినిమాని దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మార్చడంతో ఇండియన్ సినిమాపై చర్చ మొదలైంది. భాషల హద్దులని దాటి అంతా ఒక్కటేనని ఇది ఇండియన్ సినిమా అని అంతా చెప్పడం మొదలు పెట్టారు. ఒకప్పుడు ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్ మాత్రమేననే అపోహలు తొలగిపోవడంతో అందిరి దృష్టి టాలీవుడ్ పై పడింది. ఇదిలా ఉంటే పాన్ ఇండియా సినిమాల పరంపర మొదలైన తరువాత ఓ విచిత్రమైన అలవాటు మొదలైంది. ఇతర భాషల్లో స్టార్లు నటించిన సినిమాలని తెలుగులోనూ విడుదల చేయడం, వాటిని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అనేది చాలా కాలంగా జరుగుతోంది. అయితే అప్పట్లో సినిమా విడుదలై సక్సెస్ అయిన తరువాత దాన్ని తెలుగులో డబ్బింగ్ చేసేవారు. కానీ %-%బాహుబలి%-% తరువాత ట్రెండు మారింది. ఒకేసారి ఇతర భాషలతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా తమిళ, మలయాళ, కన్నడ సినిమాలు నేరుగా ఒకేసారి తెలుగులోనూ విడుదలవుతున్నాయి. అయితే ఇక్కడ ఓ విచిత్రం జరుగుతోంది. అదే మూవీ టైటిల్. తమిళ, కన్నడ, మలయాళ ప్రేక్షకులకు మాత్రమే అర్థమయ్యే టైటిల్స్‌ని యదాతదంగా తెలుగులోనూ పెట్టేస్తూ రిలీజ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. %-%పొన్నియిన్ సెల్వన్%-%ని అదే పేరుతో రిలీజ్ చేశారు. అదేమంటే దానికి మించిన టైటిల్ ఈ సినిమాకి పెట్టడానికి లేదన్నారు. ఇదే పేరుతో రెండు భాగాలు విడుదల చేశారు. ఇక ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ కన్నడ మూవీ %-%కాంతార%-% కూడా అదే పేరుతో విడుదలైంది. దేవకళ నేపథ్యంలో సాగే సినిమా కాబట్టి, దీనికి మించిన టైటిల్ పెట్టడం కుదరదు కాబట్టి ఇదే టైటిల్‌ని తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ పెట్టి రిలీజ్ చేశారు. ఇక సూపర్‌స్టార్ రజనీ నటించిన %-%వేట్టయాన్%-% వంతు వచ్చింది. %-%వేట్టయాన్త%-% అటే వేటగాడు%-% ఇదే టైటిల్‌ని తెలుగులో పెట్టొచ్చు. కానీ అది జరగలేదు. అదే పేరుతో తెలుగులో రిలీజ్ చేశారు. మోహన్‌లాల్ నటించిన %-%ఎంపురాన్%-%ని కూడా అదే పేరుతో విడుదల చేయడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇప్పుడు ఇదే ఆనవాయితీని ఫాలో అవుతూ మోహన్‌లాల్ నటించిన మరో మూవీ %-%తుడరుమ్%-%. శోభన చాలా ఏళ్ల తరువాత మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్న ఈ మూవీని ఇదే పేరుతో తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. %-%తుడరుమ్%-% మలయాళ పదం. తెలుగులో ఏంటనేది ఎవరికీ అర్థం కాదు. అయినా సరే మా భాషలోని టైటిల్‌నే తెలుగులోనూ రుద్దేస్తాం అని మలయాళ, తమిళ సినీ వర్గాలు ఇలా తెలుగు ప్రేక్షకుల్ని కించపరచడం పలువురిని ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. హిందీపై యుద్ధం చేసే వారు సాటి తెలుగు భాషని ఇలా చులకన చేయడం ఏమీ బాగాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 'విశ్వంభర'కు ఇది ప్లస్సా మైనస్సా?





మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం 'విశ్వంభర' మొదలైనపుడు ఎంత హైప్ వచ్చిందో తెలిసిందే. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకుడు కావడం.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహా ఫాంటసీ కథ కావడం.. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్లో ఈ సినిమాను నిర్మిస్తుండడంతో మెగా ఫ్యాన్స్ ఎగ్జైట్మెంట్ మామూలుగా లేదు. చిరుకు సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని దీని మీద అంచనాలు ఏర్పడ్డాయి. కానీ టీజర్ రిలీజయ్యాక మొత్తం కథ మారి పోయింది. అందులో పేలవమైన విజువల్ ఎఫెక్ట్స్, విజువల్స్ చూశాక సినిమా చుట్టూ నెగెటివిటీ ముసురుకుంది.


దీంతో అప్పటిదాకా రెడీ అయిన విజువల్ ఎఫెక్ట్స్ కంటెంట్ అంతా పక్కన పెట్టి కొత్తగా వర్క్ చేయాల్సి వచ్చింది. ఈ కారణం గానే సినిమా నిరవధికంగా వాయిదా పడింది. అసలు వార్తల్లో లేకుండా పోయిన 'విశ్వంభర'ను మళ్లీ ప్రేక్షకుల దృష్టిలోకి తేవడానికి, హైప్ పెంచడానికి ప్రయత్నిస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగానే ఇటీవల తొలి పాటను రిలీజ్ చేశారు. ఐతే అది యావరేజ్ అనిపించింది. తాజాగా ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ బడ్జెట్ గురించి మీడియాకు సమాచారం ఇచ్చారు. ఏకంగా రూ.75 కోట్లు ఎఫెక్ట్స్ కోసమే ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐతే ఒకప్పుడు ఇలా వీఎఫెక్స్ బడ్జెట్ గురించి వెల్లడిస్తే ఆశ్చర్యపోయి దాని గురించి చర్చించుకునేవారు జనం. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. బాహుబలి, కల్కి సహా పలు భారీ చిత్రాల్లో హాలీవుడ్‌కు ఏమాత్రం తీసిపోని ఎఫెక్ట్స్ చూసేశారు ప్రేక్షకులు. పైగా 'విశ్వంభర' వీఎఫెక్స్ ఖర్చు ఈ స్థాయికి వెళ్లడం వెనుక వేరే కారణాలున్నాయనే అనుమానాలు కూడా ఉన్నాయి. ముందు రూపొందించిన వీఎఫెక్స్ కంటెంట్ అంటే పక్కన పడేసి మళ్లీ వర్క్ చేయడం వల్ల బడ్జెట్ బాగా పెరిగిందని భావిస్తున్నారు. కాబట్టే వీఎఫెక్స్ బడ్జెట్ ఇంత భారీగా అయిందంటే ప్రేక్షకుల్లో పెద్దగా ఎగ్జైట్మెంట్ కనిపించడం లేదు. కాబట్టే ఈ 75 కోట్ల వీఎఫెక్స్ బడ్జెట్ వార్త ప్లస్ అవుతుందని చెప్పలేని పరిస్థితి.

# రూటు మార్చిన టాలీవుడ్ బిగ్‌స్టార్స్

సినిమా ఇండస్ట్రీకి చెందిన సెలబ్రెటీలు ఎక్కువగా హాలీడే ట్రిప్స్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. ముఖ్యంగా హీరోలు షూటింగ్ సమయంలో చాలా బిజీగా ఉండటం వల్ల ఫ్యామిలీతో సమయం గడిపేందుకు వారికి కుదరదు. అందుకే వారు షూటింగ్ లేనప్పుడు, ఏదైనా ప్రత్యేక రోజు సందర్భంగా హాలీడే ట్రిప్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. హీరోలు వారి ఫ్యామిలీ మెంబర్స్‌తో వెళ్లడంతో పాటు దర్శకులు సైతం ఫ్యామిలీతో ట్రిప్స్‌కి వెళ్లడం సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా చూస్తూ ఉంటాం. ఒకప్పుడు సెలబ్రెటీలు అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు రూటు మార్చారు. వారి కొత్త హాలీడే స్పాట్ దుబాయ్‌గా మారింది. ఈమధ్య కాలంలో స్టార్స్ మొదలుకుని చిన్న తెర సెలబ్రిటీల వరకు అంతా దుబాయి వెళ్లి అక్కడ ఎంజాయ్ చేసి వస్తున్నారు. టాలీవుడ్ స్టార్స్ కొందరు ఏకంగా అక్కడ భారీ మొత్తం ఖర్చు చేసి ఆస్తులను కొనుగోలు చేశారని తెలుస్తోంది. దుబాయ్ వెళ్లడానికి తక్కువ సమయం పడుతుంది, అంతే కాకుండా విమాన ప్రయాణ ఖర్చు కూడా అమెరికాతో పోల్చితే తక్కువ అవుతుంది. అందుకే సెలబ్రిటీలు దుబాయ్‌కి వెళ్లి కొన్ని రోజులు ఎంజాయ్ చేయాలని, హాలీడేస్‌ను అక్కడ గడపాలని అనుకుంటున్నారు. అందుకే దుబాయ్ ఈమధ్య కాలంలో టూరిజంలో దూసుకు పోతుంది. అల్లు అర్జున్‌తో పాటు మరికొందరు టాలీవుడ్ స్టార్స్, ఇండియన్ స్టార్స్ దుబాయ్‌లో ప్రాపర్టీ కొనుగోలు చేశారనే వార్తలు వస్తున్నాయి. పలువురు హీరోలు షూటింగ్ కి ముందు వారం లేదా అంతకు మించి ఎక్కువ రోజులు దుబాయ్‌లో చిల్ అవుతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న డ్రాగన్ సినిమా షూటింగ్‌లో జాయిన్ కావడం కోసం ఎన్టీఆర్ ముందు దుబాయ్ వెళ్లి చిల్ అయిన విషయం తెల్సిందే. అల్లు అర్జున్ సైతం ఈ మధ్య కాలంలో దుబాయ్ ఎక్కువ సార్లు వెళ్తున్నారు. ఇతర దేశాలతో పోల్చితే దుబాయ్ అభివృద్ధిలో దూసుకు పోతుంది. షాపింగ్ కోసం కూడా దుబాయ్ వెళ్తున్న టాలీవుడ్ సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం దుబాయ్‌లో అన్ని అంతర్జాతీయ మోడల్స్ ఔట్ ఫిట్స్ లభించడంతో పాటు, అక్కడ సరసమైన రేట్లకు లభిస్తాయని సమాచారం. ఇండియాలో ఉంటే స్వేచ్ఛగా ఉండలేని సెలబ్రెటీలు దుబాయ్ వెళ్లి కొన్నాళ్లు ప్రశాంతంగా ఉండాలని అనుకుంటారు. అందుకే అమెరికాతో పోల్చితే ఈ మధ్య కాలంలో ఎక్కువ శాతం మంది దుబాయ్ వెళ్తున్నారు. అమెరికాలో రేట్లతో పోల్చితే దుబాయ్ రేట్లు తక్కువ ఉంటాయని అంటున్నారు. మొత్తానికి అన్ని విధాలుగా టాలీవుడ్ సెలబ్రిటీలకు దుబాయ్ అనేది అనుకూలంగా ఉంది. అందుకే అమెరికా, బ్రిటన్, మాల్దీవ్స్ వంటి దేశాలకు వెళ్లకుండా ఇలా దుబాయ్ వెళ్తున్నారు. దుబాయ్ వెళ్లి కథ చర్చలు జరపడం మొదలుకని, షూటింగ్స్‌ను సైతం అక్కడ సునాయాసంగా చేసుకునేందుకు వీలు ఉండటంతో అక్కడ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు.







# విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ!



విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ! తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయ సమరానికి ముందు చేస్తున్న చివరి సినిమా 'జననాయగన్'. ఈ సినిమాపై ఫ్యాన్స్ లోనే కాదు, బిజినెస్ వర్గాల్లో కూడా భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు హెచ్.వినోద్ డైరెక్ట్ చేస్తున్నాడు. విజయ్ గత సినిమాలు టాక్ తో సంబంధం లేకుండా మార్కెట్ లో మంచి బిజినెస్ చేశాయి. ఇక పలు విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. / ఇప్పుడు 'జననాయగన్' ఈ విజయ పరంపరను కొనసాగించేందుకు రెడీ అవుతోంది. విజయ్ ఇప్పటికే పాలిటిక్స్ తో బిజీ అయ్యాడు. ఇక ఇదే చివరి సినిమా అంటున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకంగా చూడాలని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే షూటింగ్ ఫినిష్ కాకముందే ఈ సినిమా ఓటిటి, శాటిలైట్, ఆడియో, థియేట్రికల్ హక్కులకు ఇప్పుడే భారీ బిడ్ లు వస్తున్నాయంటే డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అర్థమవుతోంది. తాజా సమాచారం ప్రకారం 'జననాయగన్' డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో రూ.121 కోట్లకు సొంతం చేసుకున్నట్లు టాక్. విజయ్ గత సినిమాల రైట్స్ ను కూడా ఇదే అమెజాన్ భారీ ధరకు తీసుకుంది. కానీ ఈసారి ఫైనల్ సినిమాగా ఉండటం, ప్రేక్షకుల్లో ఉన్న భారీ హైప్ వలన ఈ రేటు దక్కినట్లు తెలుస్తోంది. ఇది సౌత్ సినిమాల డిజిటల్ హిస్టరీలో ఒక రికార్డ్ స్థాయి డీల్ గా చెబుతున్నారు. అంతే కాదు, ఈ సినిమాకు సంబంధించిన శాటిలైట్ హక్కులు కూడా భారీ మొత్తానికి వెళ్లాయి. సన్ నెట్‌వర్క్ రూ.55 కోట్లకు ఈ హక్కులను దక్కించుకుందని సమాచారం. విజయ్ సినిమాలకు తమిళంలో మంచి టీవీ టీఆర్పీ ఉండటంతో ఈ డీల్ సెట్ అయినట్లు తెలుస్తోంది. ఇక థియేట్రికల్ హక్కుల విషయంలో రోమియో పిక్చర్స్ రాహుల్ దాదాపు రూ.90 కోట్లకు ఈ డీల్‌ను లాక్ చేసినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా కేవలం తమిళనాడు రైట్స్ అని తెలుస్తోంది. ఆడియో హక్కుల విషయంలో దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్న టీ సిరీస్ సంస్థ ముందుకొచ్చింది. ఇప్పటికే విజయ్ సినిమాల్లోని పాటలు యూట్యూబ్‌లో మిలియన్లలో వ్యూస్ సాధించగా, ఈసారి కూడా మ్యూజిక్ భారీగా హిట్ అవుతుందనే నమ్మకంతో టీ సిరీస్ రూ.15 కోట్లకు డీల్ క్లోజ్ చేసినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే దళపతి విజయ్ 'జననాయగన్' సినిమా రిలీజ్‌కు ముందే దాదాపు రూ.260 కోట్లకు పైగా బిజినెస్‌ని లాక్ చేసినట్లు సమాచారం. ఇది విజయ్ కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్ హిస్టరీలోను ఒక గొప్ప రికార్డ్. ఇక ఈ సినిమాతో విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, సినిమా విడుదల సమయంలో మరింత రాజకీయ రేఖలు కూడా స్పష్టంగా కనిపించే అవకాశముంది. మరి సినిమా కంటెంట్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.